క్లుప్తంగా

వైద్యుల నిరసన



నిజామాబాద్ నాగారం: నగరంలో మంగళవారం ఐఎంఏ జాతీయ, రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపుమేరకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైద్యులు నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. ఐఎంఏ అధ్యక్షుడు దామోదర్‌రావు, ప్రధాన కార్యదర్శి కొట్టూరు శ్రీశైలం మాట్లాడుతూ.. కలకత్తాలో పీజీ వైద్యురాలిపై జరిగిన హత్యాచారం ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలని నిరాహార దీక్ష చేస్తున్న జూనియర్ డాక్టర్ల న్యాయమైన పోరాటానికి తమ పూర్తి మద్దతు ఉంటుందన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యులపై దాడులను అడ్డుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాన్ని రూపొందించాలన్నారు. వైద్యులు విశాల్, రవీంద్రనాథ్‌సూరి, జీవన్‌రావు, రాజేంద్రప్రసాద్ ఉన్నారు.

ఎస్సీ వర్గీకరణ సరికాదు



నిజామాబాద్‌నాగారం: ఎస్సీ వర్గీకరణ సరికాదని, దీంతో ఎస్సీల ఉనికి కోల్పోయే ప్రమాదం ఉందని మాలసంఘం నాయకులు పులి జైపాల్, నీలగిరి చందు అన్నారు. నగరంలోని పోచమ్మగల్లీ ఎస్సీ మాల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రిజర్వేషన్ల ఎత్తివేతకు తెరతీశారని, వర్గీకరణ ద్వారా క్రిమిలేయర్‌ను ప్రవేశపెట్టి పూర్తిగా రిజర్వేషన్లను రద్దు చేసే విధంగా కుట్ర పన్నుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణను ఒక సభ్య కమిటీ ఏర్పాటు చేసి 60రోజుల వ్యవధిలో రిపోర్ట్ సమర్పించాలని కోరినందునా, వర్గీకరణకు మాలలు వ్యతిరేకంగా మంత్రివర్గ ఉప సంఘానికి అభిప్రాయలు తెలపాలని కోరారు. నాయకులు తర్ల రమేష్, నిరంజన్, బక్కోళ్ల గంగాధర్, రాజ్, నాంది సుశీల్, నీలగిరి రాజు, ఎడ్ల శ్రవణ్, తర్ల రమేష్, సురేష్, గజ్జల రాజేశ్వర్, జంగం వివేక్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ యోగా సదస్సుకు అందె జీవన్‌రావు




నిజామాబాద్ రూరల్: హరిద్వార్‌లో ఈనెల 21, 22 తేదీలలో నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా సదస్సుకు నగరానికి చెందిన మాస్టర్ అందె జీవన్‌రావు ఎంపికయ్యారు. సదస్సులో సూపర్ బ్రెయిన్ యోగా, లీవరేజింగ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫర్ సుపీరియల్ ఇంటలెక్ట్ అండ్ వెల్-బీయింగ్ అనే అంశంపై అందె జీవన్‌రావు తన పరిశోధన పత్రాన్ని సమర్పించి ప్రసంగించనున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో మంగళవారం జిల్లా జడ్జి కుంచాల సునీతను కలిసి అందెజీవన్‌రావు పరిశోధనా పత్రం ప్రతిని అందజేశారు. జడ్జి ఆయనను అభినందించారు.

పర్యావరణాన్ని కాపాడుకోవాలి



ఖలీల్‌వాడి: చెట్ల పెంపకమే భవిష్యత్ తరాలకు అందించే గొప్పబహుమతిని, పర్యావరణాన్ని ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలని ఏగఅఈఎన్ హెచ్‌ఎం బబ్లు పిలుపునిచ్చారు. నిజామాబాద్ రైల్వే స్టేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్వచ్ఛత పక్వాడలో భాగంగా అమ్మ పేరిట ఒక మొక్క కార్యక్రమంతో పాటు ర్యాలీ ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన హైదరాబాద్ రైల్వే డివిజన్ ఏడీఈఎన్ హెచ్‌ఎం బబ్లు నిజామాబాద్ రైల్వే స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్ తరాలకు మెరుగైన పర్యావరణంతో కూడిన భూమిని అందించటం మనందరి బాధ్యతగా గుర్తించాలని పేర్కొన్నారు. డాక్టర్ దీపా, హెల్త్ ఆఫీసర్ ప్రేమ్‌సాగర్, కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్, ఆర్పీఎఫ్ ఎస్సై ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

సదస్సుకు తరలిరావాలి



సిరికొండ: జిల్లా కేంద్రంలో బుధవారం నిర్వహించనున్న ఎమ్మార్పీఎస్ రాష్ట్రస్థాయి సదస్సుకు శ్రేణులు తరలిరావాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిప్పెర సంజీవ్ కోరారు. మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సదస్సుకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ రానున్నట్లు తెలిపారు.

తాగు నీరు.. రోడ్డు పాలు

- నగరంలోని ఎల్లమ్మగుట్ట చౌరస్తాలో లీకవుతున్న మంచినీటి పైప్‌లైన్
- రహదారిపై పారుతున్న నీరు
- పట్టించుకోని అధికారులు



నగరంలోని ఎల్లమ్మగుట్ట చౌరస్తా వద్ద రోడ్డుపై పారుతున్న తాగునీరు

నిజామాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని ఎల్లమ్మగుట్ట చౌరస్తా, కోర్టుకు వెళ్లే దారిలో అంతర్గత మంచినీటి పైప్‌లైన్ గత కొన్ని రోజులుగా లీకేజీ అవుతుంది. దీంతో నీరంతా రహదారిపై పారుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాగునీరు ఇలా వృథా కావడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుపై నీరు పారుతుండటంతో వాహనదారులు రాకపోకలు సాగించడానికి సైతం ఇబ్బందులు పడుతున్నారు. పైప్‌లైన్ లీకేజీ కావడంతో రోడ్డుపై నీరు పారడంతోపాటు గుంతల్లో నిలిచిఉంటుంది. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో అధికారులు నిర్లక్ష్యం వహించడంపై పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అలాగే రోడ్డుపై నీరు ఉండటంతో వాహనాలు రాకపోకలు సాగించే సమయంలో నీరు పక్కనున్న వాహనాలపై, పాదాచారులపై పడుతున్నాయి. ఇప్పటికైనా నగర మున్సిపల్ అధికారులు స్పందించి తాగునీటి పైప్ లైన్ లీకేజీకి వెంటనే మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే తాగునీటి వృథాను అరికట్టాలన్నారు.

మరమ్మతులు చేపట్టాలి..

జిల్లా కేంద్రంలో అనేక చోట్ల మంచినీటి పైపులు, డ్రెయినేజీలు లీకవుతున్నాయి. వీటిని అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. లీకేజీ అయిన నీటిలో దోమల ఆవాసాలు ఏర్పరచుకొని వృద్ధి చెందుతున్నాయి. దీంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. అధికారులు వెంటనే పైప్‌లైన్ లీకేజీలకు మరమ్మతులు చేపట్టి, నీటి వృథాను అరికట్టాలి.

–దేవేందర్, నగరవాసి

మా సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లండి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

తెయూ(డిచ్‌పల్లి): గత మూడు సంవత్సరాల నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులు విడుదల కాకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని అనుబంధ ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్య సంఘాల ప్రతినిధులు రిజిస్ట్రార్ యాదగిరిని కోరారు. ఈమేరకు ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల నిరవధిక బంద్ మంగళవారం రెండో రోజు కొనసాగింది. ఈసందర్భంగా జిల్లా ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాల సంఘం ప్రతినిధులు తెయూ రిజిస్ట్రార్ యాదగిరి, అకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఘంటా చంద్రశేఖర్‌లను కలిసి వినతిపత్రం అందజేశారు. సంఘం అధ్యక్షుడు హరిప్రసాద్, కో-ఆర్డినేటర్ సరాల సుధాకర్ మాట్లాడుతూ.. నిధులు రాకపోవడంతో కళాశాలల నిర్వహణ భారంగా మారిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలన్నారు. సంఘం ప్రతినిధులు నిశిత రాజు, సూర్యప్రకాశ్, సుజన్, అరుణ్, రాజు, శ్రీనివాస్, అతీఖ్ ఉన్నారు.

కేసులు ఎత్తివేయాలి



ఖలీల్‌వాడి: దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా డీజే నిర్వాహకులు, మండపాల నిర్వాహకులపై పెట్టిన కేసులు తొలిగించాలని సార్వజనిక్ మాత ఉత్సవ సమితి గౌరవ అధ్యక్షుడు ఇప్పకాయల హరిదాస్ అన్నారు. ఈమేరకు వారు మంగళవారం సీపీ కార్యాలయంలో అదనపు డీసీపీ బస్వారెడ్డికి వినతిపత్రం అందజేశారు. పండుగలపై ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలన్నారు. సికింద్రాబాద్‌లో ముత్యాలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని తెలిపారు. అంబెం సాయిలు, లింగం, శ్రీనివాసరావు, శ్రీకాంత్, తమ్మల కృష్ణ, గాజుల దయానంద్, ధాత్రిక రమేష్, శ్రీనివాస్, రాంప్రసాద్ చటర్జీ, బాసోల్ల నికేష్, ఎడ్ల రాము పాల్గొన్నారు.

నీటి నాణ్యతను ఎప్పటికప్పుడు పరీక్షించాలి



మోపాల్‌లో మాట్లాడుతున్న అధికారులు

మోపాల్: గ్రామ పంచాయతీల్లో సరఫరా చేసే తాగునీటి నాణ్యతను ఎప్పటికప్పుడు పరీక్షించాలని మిషన్ భగీరథ డీఈలు ధర్మేందర్, అరుణ్ కుమార్ సూచించారు. మండలకేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం వారు మంచినీటి సహాయకులకు మిషన్ భగీరథ ఏఈ వినయ్‌రెడ్డి ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. నాలుగు రోజులపాటు శిక్షణ కొనసాగనుంది. మొదటిరోజు నీటి నాణ్యతా ప్రమాణాలపై టెక్నీషియన్ లక్ష్మీనారాయణ వివరించారు. అనంతరం డీఈలు మాట్లాడుతూ.. ప్రజలకు సరఫరా చేసే తాగునీరు కలుషితం కాకుండా చూడాలని తెలిపారు. సిబ్బంది, నీటి సహాయకులు పాల్గొన్నారు.

సభను జయప్రదం చేయాలి

ఆర్మూర్‌టౌన్: పట్టణంలో ఈనెల 18 నుంచి జరిగే సీపీఎం ఆర్మూర్ ఏరియా ఐదవ మహాసభను విజయవంతం చేయాలని సీపీఎం ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి వెంకటేష్ అన్నారు. పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సభకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్, జిల్లా కార్యదర్శి రమేష్ బాబు హాజరవుతున్నారని పేర్కొన్నారు. నాయకులు కోతాడి ఎల్లయ్య, కొండ గంగాధర్, నవీద్, వెంకట్ నారాయణ, కుల్దీప్ శర్మ, పద్మ, తదితరులు పాల్గొన్నారు

పోలింగ్ స్టేషన్ల పరిశీలన



కమ్మర్‌పల్లి: మండలంలోని బషీరాబాద్, రాజరాజేశ్వరీ నగర్, ఉప్లూర్, చౌట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల్లోని పోలింగ్ స్టేషన్‌లను మంగళవారం ఎంపీడీవో రాజశ్రీనివాస్ పరిశీలించారు. పంచాయతీ ఎన్నికల దృష్ట్యా పోలింగ్ స్టేషన్‌లలో మౌలిక వసతులు, స్టేషన్‌ల వారీగా ఓటర్ల సంఖ్య వివరాలను పరిశీలించారు.

సంక్షిప్తం

మాజీ రాష్ట్రపతికి ఘన నివాళి

సిరికొండ: మండల కేంద్రంలోని సత్యశోధక్ పాఠశాలలో మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కలాం చిత్ర పటానికి ప్రిన్సిపాల్ నర్సయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థినికి అభినందన



నిజామాబాద్ నాగారం: నగరంలోని విజయ్ హైస్కూల్ పదోతరగతి విద్యార్థిని ఆకాంక్ష అంతర్జాతీయ ఉషూ మార్షల్ ఆర్ట్స్ టోర్నమెంట్స్‌కు ఎంపికైంది. ఈసందర్భంగా మంగళవారం విద్యార్థినిని స్కూల్ వ్యవస్థాపకులు అమృతలత ప్రత్యేకంగా అభినందించారు. అక్టోబర్ 17నుంచి 27వరకు జార్జియా దేశంలోని ఒటోమి పట్టణంలో జరుగనున్నట్లు తెలిపారు.

అనుమతిలేని డీజేల సీజ్..

నిజామాబాద్ రూరల్: మండలంలోని శ్రీనగర్, చంద్రశేఖర్ కాలనీకి చెందిన దేవిమాతల ఊరేగింపు సందర్భంగా అనుమతులు లేకుండా పెట్టిన డీజేలను సీజ్ చేసినట్లు రూరల్ ఎస్‌హెచ్‌వో ఆరిఫ్ మంగళవారం తెలిపారు. శ్రీనగర్, చంద్రశేఖర్ కాలనీకి చెందిన దేవిమాతల నిమజ్జనం, శోభాయాత్ర సందర్భంగా పెద్ద సౌండ్లతో కూడిన డీజేలను అనుమతులు లేకుండా పెట్టారని అన్నారు. దీంతో పోలీస్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మూడు డీజేలను సీజ్ చేసినట్లు తెలిపారు. కొంతసేపు దేవిమాత భక్తులకు, పోలీసులకు వాగ్వాదం జరిగింది. చివరకు వారిపై కేసు నమోదు చేసినట్లు వివరించారు.

కరపత్రాల ఆవిష్కరణ



నిజామాబాద్ సిటీ: నగరంలో మంగళవారం ఎంసీపీఐయూ పార్టీ వ్యవస్థాపక నేత మద్ది కాయల ఓంకార్ వర్ధంతి సభ కరపత్రాలను పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. తొలిదశ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కీలకమైన పాత్ర పోషించిన ఓంకార్ సేవలు మరువలేనివని అన్నారు. ఈనెల 17న ఓంకార్ స్వస్థలమైన వరంగల్ జిల్లా గీసుకొండ మండలం మచ్చాపూర్‌లో ఓంకార్ స్థూపం వద్ద వర్ధంతి కార్యక్రమం నిర్వహించనున్నామన్నారు. నాయకులు కర్రోళ్ల శ్రీనివాస్, తాటిపల్లి అంజన్న, తోట సంగీత, ఉష బాయి, సామ్యూల్, మోసిన్ పాల్గొన్నారు.

బాధితులకు న్యాయం చేయండి



ధర్పల్లి: పేదల ఇళ్ల స్థలాలను ఆక్రమించి విక్రయించిన వారిపై చర్యలు తీసుకొని, బాధితులకు న్యాయం చేయాలని సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి దాసు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం వారు బాధితులతో కలిసి ధర్నా చేపట్టారు. అనంతరం తహసీల్దార్ మాలతికి వినతి పత్రాన్ని అందజేశారు. నాయకులు బాలయ్య, పద్మ, గంగాధర్, కృష్ణ, ఎల్లయ్య, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

డిచ్‌పల్లి: మండల కేంద్రంలో మంగళవారం 'టీయూసీఐలో ఐఎఫ్‌టీయూ విలీనం' సభ పోస్టర్లను ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకన్న ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో ఈ నెల 20న నిర్వహించనున్న విలీన సభకు జిల్లాలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు విచ్చేసి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు మురళి, గణేష్, ధర్మపురి, శ్రీనివాస్, ప్రవీణ్, ఇంతియాజ్, రమేష్, గంగాధర్, సాయిబాబా, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ జిల్లా గవర్నర్‌కు పురస్కారం

నిజామాబాద్‌నాగారం: నగరంలోని వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ గాదె సుదర్శన్ గుప్తాకు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ నుంచి జ్ఞాపిక, గోల్డ్ మెడల్ పురస్కారం లభించినట్లు ఆయన మంగళవారం తెలిపారు. క్లబ్ ద్వారా సీడ్ బాల్స్ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ఈ పురస్కారం లభించిందని తెలిపారు. ముందు ముందు ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి ప్రయత్నిస్తానని సుదర్శన్ గుప్తా తెలిపారు.

20న సీపీఎం మహాసభ



నిజామాబాద్ సిటీ: నగరంలోని నాందేవ్‌వాడలో ఈనెల 20న సీపీఎం మహా సభ నిర్వహించనున్నట్లు పార్టీ నేతలు తెలిపారు. జిల్లా కేంద్రంలోని పార్టీకార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. సభకు నగరంలోని పార్టీ శ్రేయోభిలాషులు, కార్యకర్తలు భారీసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. నాయకులు రాములు, నరసన్న, సుజాత, అనసూజ తదితరులు పాల్గొన్నారు.

అ'పూర్వ' సమ్మేళనం



డిచ్‌పల్లి: మండలంలోని రాంపూర్ జెడ్పీహెచ్‌ఎస్‌లో మంగళవారం 2008-09 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 15ఏళ్ల తర్వాత వారంతా మళ్లీ కలుసుకోవడంతో ఎంతో అప్యాయంగా ఒకరినొకరు పలుకరించుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సంతోషంగా గడిపారు. తమకు పాఠాలు బోధించిన గురువులను సన్మానించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, ఆట పాటలతో సంతోషంగా గడిపారు. అనంతరం అందరూ సహపంక్తి భోజనాలు చేశారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

నిజామాబాద్‌అర్బన్: పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఏ జిల్లా కార్యదర్శి జ్వాల డిమాండ్ చేశారు. ఈమేరకు వారు మంగళవారం నగరంలోని కలెక్టరేట్ ఏవోకు వినతిపత్రం సమర్పించారు. అలాగే ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రఘురాం మంగళవారం తమ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. స్కాలర్‌షిప్స్, రీయింబర్స్‌మెంట్ రాకపోవడంతో విద్యార్థులకు సర్టిఫికెట్లను విద్యాసంస్థల యాజమాన్యాలు ఇవ్వడం లేదన్నారు. పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజాద్ తమ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో గత మూడేళ్ల నుంచి రూ.6వేల కోట్లకుపైగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్‌ను, ఫీజురీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

జిల్లా సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ ప్రాబబుల్స్ బాలికల జట్టు ఎంపిక



ప్రాబబుల్స్ జట్టుకు ఎంపికైన క్రీడాకారులతో అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు

డిచ్‌పల్లి: జిల్లా సబ్‌జూనియర్ సాఫ్ట్‌బాల్ బాలికల ప్రాబబుల్స్ జట్టుకు 30 మందిని ఎంపిక చేసినట్లు జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వి ప్రభాకర్‌రెడ్డి, ఎం గంగామోహన్ తెలిపారు. డిచ్‌పల్లి మండలం సుద్దపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల/కళాశాల క్రీడామైదానంలో మంగళవారం జట్టు ఎంపిక పోటీలు నిర్వహించారు. ఎంపికైన క్రీడాకారులకు ఈ నెల 17వరకు శిక్షణ శిబిరం నిర్వహిస్తామని తెలిపారు. జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 18 నుంచి 20వరకు వరంగల్ జిల్లాలో నిర్వహించే రాష్ట్ర సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ టి నళిని, సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ స్వప్న, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ వనిత, సాఫ్ట్‌బాల్ అకాడమీ కోచ్‌లు వి మౌనిక, నరేశ్, వ్యాయామ ఉపాధ్యాయురాలు శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

మహాలక్ష్మి దేవికి ఎమ్మెల్యే పూజలు



డిచ్‌పల్లి: మండలంలోని బర్ధిపూర్ గ్రామంలో మంగళవారం మహాలక్ష్మి బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పాల్గొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామపెద్దలు ఎమ్మెల్యేను సత్కరించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అమృతాపూర్ గంగాధర్, గ్రామస్తులు మేక బాగారెడ్డి, ఈగ గంగారెడ్డి, క్యాసారం శ్రీనివాస్‌రెడ్డి, నారాయణరెడ్డి, ప్రభాకర్, కిష్టారెడ్డి, మేక సురేందర్ రెడ్డి, ఈగ జగదీష్‌రెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా శ్రీవారి కల్యాణోత్సవం



డిచ్‌పల్లి: మండలంలోని టీఎస్ఎస్‌పీ ఏడో బెటాలియన్‌లోగల శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. వేడుకల్లో భాగంగా మంగళవారం ఆరాధన, నిత్యహోమం, బలిహరణం కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వేదపండితులు అలివేలుమంగ సమేత శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామివారి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త శ్రీనివాస్ రెడ్డి కుటుంబసభ్యులు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు, బెటాలియన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్లమ్మకు మాజీ ఎమ్మెల్యే పూజలు



ధర్పల్లి: మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ ఆలయాన్ని మంగళవారం మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా గౌడ కులస్తులు ఆయనను ఘనంగా సన్మానించారు. బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ.. అధికారం, పదవులు లేకపోయినా ఎప్పుడు ప్రజల సేవకై ముందంజలో ఉంటానని అన్నారు. నాయకులు బాజిరెడ్డి జగన్, నల్ల సారిక, రాజ్‌పాల్ రెడ్డి, మహిపాల్ యాదవ్, హనుమంత్ రెడ్డి, ధరావత్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక టిప్పర్ పట్టివేత

ఎడపల్లి: బోధన్ నుంచి నిజామాబాద్ వైపు వెళ్తున్న ఇసుక టిప్పర్‌ను సీజ్ చేసినట్లు ఎస్ఐ వంశీకృష్ణా రెడ్డి మంగళవారం తెలిపారు. బోధన్‌కు చెందిన సయ్యద్ సుల్తాన్ అనే వ్యక్తి ఇసుకను అనుమతులు లేకుండా తరలిస్తుండగా పట్టుకొని, టిప్పర్‌ను సీజ్ చేసినట్లు తెలిపారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	200
	(కిలోకు)	లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	78,300	వెండి (కిలో)	94,800
22 క్యారెట్స్	72,242	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	32	50	గాజరుగడ్డ	50	80
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	60	90
బీరకాయ	50	70	దోసకాయ	30	50
దొండకాయ	30	50	ఆలుగడ్డ	30	50
బీర్నీసుకాయ	60	90	గోబిగడ్డ	25	50
కాకరకాయ	40	80	గోబిపువ్వు	40	60
వంకాయ	40	60	బీట్‌రూట్	35	60
పాలకూర	50	80	కరివేపాకు	40	70
మెంతికూర	50	80	చామగడ్డ	40	70
కొత్తిమీర	50	80	గోరుచిక్కుడు	50	80
పుదీనా	60	90	చిక్కుడుకాయ	50	80
క్యాప్సికం	60	90			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	విశ్వం(తెలుగు)-10.30 4.25 10.20 దేవర పార్ట్-1 (తెలుగు)- 7.10
స్క్రీన్-2	మా నాన్న సూపర్ హీరో -10.30,4.35 వేట్టయన్(తెలుగు)-1.30 7.30
స్క్రీన్-3	వేట్టయన్ - 10.30,4.20,10.30 మా నాన్న సూపర్‌హీరో - 7.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	జిగ్రా(తెలుగు)-12.15 దేవర పార్ట్-1(తెలుగు)- 3.35 మా నాన్న సూపర్ హీరో(తెలుగు)-7.10 మార్టిన్(తెలుగు)-10.10
స్క్రీన్-2	విశ్వం(తెలుగు)-12.35 3.50 7.05 10.20
స్క్రీన్-3	వేట్టయన్(తెలుగు)-11.50,8.30,10.00 మార్టిన్(తెలుగు)-3.20
స్క్రీన్-4	మార్టిన్(తెలుగు)-10.00 మా నాన్న సూపర్ హీరో(తెలుగు)-1.10 జిగ్రా(తెలుగు) -7.20
లలితామహల్	దేవర పార్ట్-1(తెలుగు)
దేవి	మార్టిన్ (తెలుగు)
నటరాజ్	విశ్వం (తెలుగు)
విజయ్	దేవర పార్ట్-1(తెలుగు)